171) సాళంగనాట/మోహన

ప॥ అనుచు దేవగంధర్వాదులు పలికేరు । కనకశిపు ఖండించేవేళను ॥

చ॥ నరసింహా నరసింహా ననుగావు ననుగావు । హరి హరి నాకు నభయమీవే ।
కరిరక్ష కరిరక్ష గతమైన దనుజులు । సురనాథ సురనాథ చూడు మమ్ము గృపను ॥

చ॥ దేవదేవ వాసుదేవ దిక్కు నీవే మాకు మాకు । శ్రీవత్స శ్రీవత్స సేవకులము ।
భూవనితనాథ నాథ పొడమె నీప్రతాపము । పావన పావన మమ్ము బాలించవే ॥

చ॥ జయజయ గోవింద శరణుచొచ్చేము నీకు । భయహర భయహర పాపమడగె ।
దయతో శ్రీవేంకటేశ తగిలి కాచితిమమ్ము । దయజూడు దయజూడు దాసులము నేము ॥